ప్రజాశక్తి

శుక్రవారం 3 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ముండ్లమూరులో భయం..భయం..

- మళ్లీ భూకంపంతో
- ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-ముండ్లమూరు

వరుసగా భూప్రకంపనలు వస్తుం డటంతో ముండ్లమూరు మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత నెలలో మండలంలో పలు చోట్ల ఐదు సార్లు భూమి కంపించింది. గురువారం ముండ్లమూరులో మధ్యాహ్నం 1.43 నిమిషాలకి పెద్ద శబ్దంతో ఒక సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

ముండ్లమూరు మండలంలో పలు గ్రామాల్లో డిసెంబర్‌లో ఐదు సార్లు భూమి కంపించింది. దీంతో జియోగ్రఫీ సైంటిస్టులు ముండ్లమూరుకు వచ్చి.. ఏపీ మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరూ భయాందోళన చెందవద్దని సూచించారు. మళ్లీ గురువారం భూకంపం రావడంతో ప్రజలు మళ్లీ భయాందోళన చెందుతున్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో 14 సార్లు భూమి కంపించినట్లు స్థానికులు చెబుతున్నారు. గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలో 1967లో వచ్చిన భూకంపం రిక్టర్‌స్కేల్‌పై ఆరుగా నమోదైంది.

భూప్రకంపనల కారణంగా ఓ ఇంటిలో కింద పడిపోయిన స్టీల్ సామాన్లు (ఫైల్)

డిసెంబర్‌లో వచ్చిన భూకంపం 3.1 గా నమోదైంది. తర్వాత తక్కువ పరిమాణంలోనే వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

భూప్రకంపనలను నిర్లక్ష్యం చేయొద్దు

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలో తరచుగా వస్తున్న భూ ప్రకంపనలను నిర్లక్ష్యం చేయకుండా శాస్త్రీయ అధ్యయనంతో పాటు నివారణ చర్యలు చేపట్టాలని వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ జి.వీరభద్రాచారి ప్రభుత్వానికి సూచించారు. సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ▶ 2లో

సిబిఐ ఆఫీసర్లమని చెప్పి..

- డిజిటల్ అరెస్టు పేరుతో
- రూ.74 లక్షల సైబర్ మోసం
- పాన్ ఇండియా
- సైబర్ నేరస్తుల అరెస్ట్
- రూ.7 లక్షలు స్వాధీనం
- దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో సైబర్
- నేరాలకు పాల్పడిన నిందితులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా, చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామానికి చెందిన గొంధి శ్రీలక్ష్మి వరప్రసాద్‌రావు అనే రిటైర్డ్ ప్రొఫెసర్‌ను డిజిటల్ అరెస్టు పేరుతో రూ.74 లక్షల మేర మోసం చేసిన కేసులో పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.7 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితులు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్పీ తుషార్‌డూడీ తెలిపిన వివరాల ప్రకారం.. చుండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామానికి చెందిన లక్ష్మివరప్రసాద్ రావు అనే రిటైర్డ్ ప్రొఫెసర్‌ను సోషల్ మీడియా ద్వారా నిందితులు సిబిఐ ఆఫీసర్లమని చెప్పి.. మీపై మనీలాండరింగ్ కేసు నమోదయిందని బెదిరించారు. సదరు కేసు నుండి బయటపడాలంటే డబ్బులు ఖర్చవు తాయన్నారు. అతని నుంచి మోసపూరితంగా రూ.74 లక్షలు ఆన్‌లైన్ ద్వారా తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును జిల్లా ఎస్పీ తుషార్‌డూడి సవాల్‌గా తీసుకున్నారు. బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ఆధ్వ ర్యంలోని టెక్నికల్ బందం ఇచ్చిన సమాచారం మేరకు చుండూరు సిఐ నేతత్వంలో ఒక బృందాన్ని రాజస్తాన్ రాష్ట్రానికి, ఆర్.ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరొక బందాన్ని ముం బాయికి పంపించారు. రాజస్థాన్ వెళ్ళిన బృం దం నిందితుల్లో ఒకరయిన రమేష్‌ను పట్టు కుని అతని నుంచి రూ 2 లక్షలు, మరో నిందితుడు శ్రావణ్‌కుమార్‌ను పట్టుకుని అతని వద్ద నుంచి రూ5 లక్షలు రికవరీ చేశారు. ఆ క్రమంలో సదరు ముద్దాయిల బ్యాంకు ఖాతాలను తనిఖీ చేయగా వారు దేశంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా, వెస్ట్ బెంగాల్, గుజరాత్, ▶ 2లో

డిజిటల్ అరెస్ట్ అనేది లేదు.: ఎస్పీ

డిజిటల్ అరెస్ట్ అసలు అనేది లేదని, భయభ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని ఎస్పీ తుషార్‌డూడీ తెలిపారు. సైబర్ నేరస్తులు రకరకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మీకు సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బందం ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటారని తెలిపారు. కేసు చేధనలో విశేష కషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని, ఐ.టి కోర్ బందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు

- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురు వారం స్థానిక కలెక్టరేట్లో వికలాంగుల పెన్షన్ల పంపిణీ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వికలాంగుల పెన్షన్ ల పై జరిగిన సర్వేపై ఆరా తీశారు. జిల్లాలో 26 వేల మంది వికలాంగులు పిం ఛన్లు పొందుతున్నారని అన్నారు. ప్రతినెలా పింఛన్ల క్రింద రూ 95 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొ త్తం సర్వే జరిపితే సుమారు 18 శాతం పింఛన్లు తగ్గుతాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పం పిణీ పై ఆరా తీశారు. పింఛన్ల పంపిణీ పై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా రాష్ట్రం మొత్తం మీద సమీక్ష నిర్వహించార న్నారు. జిల్లాలో పిం ఛన్ల పంపిణీలో అధి కారులు అవినీతికి పాల్పడుతున్నారని 13 శాతం మంది ▶ 2లో

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

మళ్లీ సీజనల్ వ్యాధులు

- ఎక్కువ మందికి
- విషజ్వరాలు, జలుబు, దగ్గు..
- వర్షాల తర్వాత
- వాతావరణంలో
- వైరస్‌ల ప్రభావం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వర్షాల తర్వాత మళ్లీ వాతావరణంలో మార్పులు వచ్చాయి. వైరస్‌ల ప్రభావం తీవ్ర మైంది. మరో వైపు ఉదయం మంచు కూడా ఎక్కువగా పడుతోంది. దీంతో జనం ఆరో గ్యాలపై ఈ వాతావరణం ప్రభావం చూపు తోంది. మళ్లీ సీజనల్ వ్యాధులు విజృం భిస్తున్నాయి. విషజ్వరాల బాధితులు పెరుగు తున్నారు. శ్వాస సంబంధమైన వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయి. జలుబు, గొంతు సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. ఆసు పత్రులు మళ్లీ కిటకిటలాడుతున్నాయి. వైద్యశాఖ పరంగా మళ్లీ అప్రమత్తం కావాల్సి ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా జ్వరాల బాధితులుగా ఉన్నారు. సాధారణ ప్రజానీకంలోనూ జ్వరాల సమస్య తీవ్రంగానే ఉంది. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో వారం రోజుల పాటు ఎండ లేదు. తర్వాత మంచు తీవ్రంగా ఉంది. దీంతో వైరస్‌ల తాకిడి పెరిగిందని వైద్యులు చెబు తున్నారు. మరో వైపు తాగునీటి వనరులూ కలుషితమయ్యాయి. సంక్రాంతి నెల కావ డంతో చలి కూడా ఎక్కువగానే ఉంది. దీంతో ఎక్కువ మందిలో జ్వరాలతో పాటు జలుబు సమస్య ఎక్కువగా ఉంది. చిన్నచిన్న ప్రైవేటు వైద్యుల వద్ద జనం కిటకిటలాడుతున్నారు. డెంగీ వంటివీ ఇప్పటికే ఉన్నాయి. ఇటీవల డెంగీ జ్వరాలు పీడించాయి. కొద్దిపాటి జ్వరం వచ్చినా ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయి. ఇదొక పెద్ద సమస్యగా మారింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగత్తలు తీసుకోవాల్సి ఉంది. గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి. పారిశుధ్య చర్యలు చేపట్టాలి. తాగునీటి వనరులు కలుషితం కాకుండా చూడాలి. ఒంగోలు పట్టణంలోనే పలుకాలనీల్లో కుళాయిల్లో చాలా సేపు మురికి నీళ్ల వస్తున్నాయంటూ నీటిని వదిలేస్తున్నారు. అరగంట తర్వాత పట్టుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశాలల్లో డాక్టర్లతో పాటు మందులనూ అందుబాటులో ఉండాలి. చాలా చోట్ల అత్యవసర మందులు ఉండటం లేదు. అన్ని రకాల మందులు లేనందునే ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు పోతున్నారు. ఏదేమైనా సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం.

జిల్లా మరింత అభివృద్ధి చెందేలా కృషి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా
- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కొత్త ఏడాదిలో జిల్లా మరింత అభివద్ధి సాధించేలా అధికారులం దరూ సమన్వయంతో, పరస్పర సహ కారంతో పనిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్‌లోని పలు విభాగాల ఉద్యోగులు గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జడ్పీ సిఇఒ బి.చిరం జీవి, డిఇఒ ఏ.కిరణ్‌కుమార్, చదల వాడ పశుక్షేత్రం ఉప సంచాలకులు డాక్టర్ బి.రవి, ఒంగోలు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఉన్నారు. అధికా రులు తెచ్చిన కేకును కలెక్టర్ కోయగా ఆర్డీవో లక్ష్మీప్రసన్న, కలెక్టర్ పర స్పరం తినిపిం చుకున్నారు. జేసీ ఆర్.గోపాలకృష్ణకు ఆయన ఛాంబర్‌లో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ గోపాలకృష్ణ

అమిత్‌షా రాజీనామా చేయాలని నిరసన

ప్రజాశక్తి - ముండ్లమూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. అమిత్ షాను భర్తరఫ్ చేయాలని శంకరాపురంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు గాలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్లమెంట్‌లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని రాసి ఎన్నికలు వ్యవస్థను తెస్తేనే నీవు ఎంపీ, మంత్రివి అయ్యావని గుర్తుంచుకోవాలన్నారు. మానవజాతి ఉన్నంతవరకు అంబేద్కర్ పేరు ఉంటుందని, అధికారం పోతే అమిత్ షా పేరు ఎక్కడో గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అక్కారావు, గాంధీ, రమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కామ్రేడ్ నరసింహారావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-అద్దంకి

నిబద్ధత కలిగిన నేత, కామ్రేడ్ టీవీ నరసింహారావు సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం అన్నారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కామ్రేడ్ టీవీ నరసింహారావు సంతాప సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుసు శ్రీనివాసరావు, జేవీవీ జిల్లా అధ్యక్షులు టంగా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సభకు యూటీఎఫ్ అద్దంకి మండల గౌరవాధ్యక్షులు వినుకొండ సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధం బాబూరావు, సోమేపల్లి హనుమంతరావు అద్దంకి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇట్టా రామారావు, బేతాళ పూర్ణ చంద్ర రావు, కోశాధికారి దామ రామాంజనేయులు, సహాధ్యక్షులు యు.రాజశేఖర్, కొరిశపాడు మండల అధ్యక్షుడు పోతురాజు, జె.పంగులూరు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సుబ్బారావు, మరియు అద్దంకి, కొరిశపాడు, ముండ్లమూరు ,పంగులూరు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ వినయ్ కుమార్

మద్యం దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-వేటపాలెం

మండల కేంద్రంలోని కళ్యాణి మద్యం మద్యం దుకాణంలో ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రామారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణంలో సిట్టింగ్ ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టినట్టు చెప్పారు. కళ్యాణి వైన్స్ షాపు ప్రక్కనే ఉన్న షెడ్డులో సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం సేవిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మోతుకూరి మోహన్ రంగారావు, మహిళా పోలీస్ పద్మజ పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్

సిబిఐ ఆఫీసర్లమని చెప్పి..

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ, రాజస్థాన్ మొత్తం 8 రాష్ట్రాలలోని 12 పోలీస్ స్టేషన్ ల పరిధిలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు తెలిసింది. రెండో బృందం మహారాష్ట్రలో ఉన్న సైబర్ ముద్దాయిల కోసం గాలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మీడియాతో మాట్లాడుతూ ఈ కేసును సవాలుగా తీసుకొని ఎటువంటి ఆలస్యం చేయకుండా ఐటీ కోర్ బందం మరియు జిల్లా పోలీసుల నేతత్వంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు జరిపిన డిజిట్ తనిఖీల్లో సదరు నేరస్తుల ఐదు ఖాతాలను పరిశీలించినప్పుడు వారు 18 రాష్ట్రాల్లోని 39 జిల్లాల్లో 43 పోలీస్ స్టేషన్ల పరిధిలో వచ్చిన ఫిర్యాదులలో సుమారు రూ 10 కోట్ల మేర మోసం చేసినట్లు గుర్తించారు. నిందితుల ఖాతాల ద్వారా సుమారు రూ.12.30 కోట్ల మేర నగదు బదిలీలు జరిగినట్లు గుర్తించారు. వీరిపై దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాల్లోని 12 పోలీస్‌స్టేషన్లలో 13 సైబర్ ఫిర్యాదులు నమోదయినట్లు గుర్తించారు. ఈ కేసులో అరెస్టు అయిన ఇద్దరు సుమారు రూ.50 లక్షల మేర మోసం చేసినట్లు గుర్తించారు. చుండూరు కేసులో రూ.7 లక్షల నగదు, 24 ఎటియం కార్డులు, 11 చెక్ పుస్తకాలు, 4 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలలో ఉన్న రూ 17.90 లక్షల నగదు స్తంభింపచేశారు.

డిజిటల్ అరెస్ట్ అనేది లేదు.: ఎస్పీ

డిజిటల్ అరెస్ట్ అసలు అనేది లేదని, భయభ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని ఎస్పీ తుషార్‌డూడీ తెలిపారు. సైబర్ నేరస్తులు రకరకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మీకు సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు. కేసు ఛేదనలో విశేష కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని, ఐ.టి కోర్ బందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

మంత్రి గొట్టిపాటిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అమరావతిలోని సచివాలయంలో ఉన్న మంత్రులను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మరియు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రోడ్లు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పొన్నూరు శాసనసభ్యులు నరేంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రదర్శనలు పరిశీలిస్తున్న ఎంఈవో

విద్యార్థుల మేధస్సుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

ప్రజాశక్తి - చీరాల

దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో భాగంగా మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన చీరాలలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం చీరాల ఎంఈఓ2 పి.సుధారాణి ప్రారంభించారు. మండలంలోని ఎనిమిది పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా గీతా యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కృష్ణ మోహన్ రావు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, యన్నం యలమందేశ్వర రావు గైడ్ టీచర్లు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని ఎంఈఓ సుధారాణి సూచించారు. మండల స్థాయి విజేతలుగా జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు ఈపురుపాలెంకు చెందిన జి.అక్షయ, కె.తేజశ్రీ, సిహెచ్ కల్పన నిలిచారు.

అన్నా రాంబాబు పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలోని 14వ వార్డు కౌన్సిలర్ బుర్రి ఎల్లమ్మ భర్త కాటమయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు కిమ్స్ వైద్యశాలకు గురువారం చేరుకున్నారు. అక్కడి డాక్టర్లతో బుర్రి కాటమయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కాటమయ్యకు ధైర్యం చెప్పారు.

కారంచేడులో పూడికతీత పనులు

ప్రజాశక్తి-కారంచేడు

కారంచేడు పంచాయతీలో డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు కారంచేడులోని అనేక ప్రాంతాలలో మట్టితో పూడుకుపోయి మేటలు వేసిన డ్రైనేజీ కాలువల్లో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. కాలువల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రైనేజీ కాలువలు వెడల్పు చేయించడం, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కారంచేడు పంచాయతీ సర్పంచ్ బాలిగ శివపార్వతి తెలిపారు.

పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలే

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారన్నారు. 9 శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లేదని , 11 శాతం మంది పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన బాగో లేదని తెలిపారన్నారు. మండల ప్రత్యేక అధికారులు మరియు మండల స్థాయి అధికారులు వారి మండలాలలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా వైద్యవిధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషకుమార్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభా కర్,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో భయం..భయం..

(మొదటిపేజీ తరువాయి)

గత 30 రోజుల్లో భూమి పలుమార్లు కంపించిన పరిస్థితులపై ప్రజలు భయాందోళ నలకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ముండ్లమూరు మండలంలో వరుసగా కంపిస్తున్న తీరుపై నిర్లక్ష్యం చేయకుండా అధ్యయనం చేయాలన్నారు. గత దశాబ్ద కాలంలో జిల్లాలో చీమకుర్తి, అద్దంకి, దర్శి అనేక ప్రాంతాల్లో భూమి కంపించిందన్నారు. ప్రభుత్వాలు, పాల కులు ప్రమాదం జరిగిన తర్వాత చేసే సాయం కంటే ప్రమాదం జరగక ముందే నివారణ చర్యలు చేపట్టాలని వీరభద్రాచారి కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కందుకూరి రాంబాబు, అమన్, అజయ్ భువన, ప్రసాద్, అనూరాధ పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ కొడాలి భాస్కరరావు, తండ్రి యల్లమందయ్య నివాసము రామకృష్ణాపురం ఏలూరు పట్టణం, ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయుట ఏమనగా

మా క్లయింట్ తేది 23-12-2024న తన ఫెన్షన్ పని నిమిత్తం ఏలూరు నుండి ఒంగోలుకు వచ్చి సబ్ ట్రెజరీ ఆఫీసుకు వెళ్లి పక్కనే ఉన్న జిరాక్స్ షాపు దగ్గరికి వెళ్లి కొన్ని డాక్యుమెంట్స్ జిరాక్స్ తీయించి తన పని అయిపోయిన తరువాత తన బ్యాగు చూసుకుంటే చిలకలూరిపేట రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ 3250/2000 కనబడలేదు తిరిగి మళ్లీ జిరాక్స్ షాప్ వద్ద చూడగా మరియు చుట్టుపక్కల ఎంత వెతికినను దొరకలేదు దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాము

ఇట్లు
చీరాల మురళి
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : 9550649899

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహశీల్దార్ వాసు

కలెక్టర్‌కు తహశీల్దార్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ తమీమ్‌అన్సారియాకు ఒంగోలు తహశీల్దార్ ఎన్.వాసు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో డిటి అశోక్, సర్వేయర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రైతుల భూసమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలో ఒమ్మెవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై అర్జీలు అందచేయాలన్నారు. వాటికి తక్షణ మే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులు 21 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు రత్నకుమార్, వీఆర్వోలు సుబ్బరామ య్య, భాగ్యారావు, జగదీష్, సచివాలయ సర్వేయర్లు వంశీ, నవీన, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు

డి3 సెక్షన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 60 అడుగుల రోడ్డు, అయ్యన్నవారివీధి, చంద్రయ్య నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అం తరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండు రంగారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కాపాడిన బాపట్ల పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

యువకుడు ఆత్మహత్యకు పాల్పడనున్నట్లు సమాచారం తెలుసుకున్న జిల్లా పోలీసులు నిమిషాల వ్యవధిలోనే హైదరాబాద్‌కు చెందిన యువకుడి ప్రాణాలు కాపాడారు. గురువారం ఉదయం హైదరాబాద్ బంజారా హిల్స్ ప్రాంతంలో నివాసం ఉంటున్న చల్లా రామారావు కుమారుడు శ్రీను తన వ్యక్తిగత సమస్యలతో ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి బాపట్ల పట్టణానికి వచ్చాడు. ఉదయం వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పాడు. విషయం తెలుసుకున్న అతని బంధువులు బాపట్ల పోలీసులకు సమాచారం అందించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ జానీ వేగంగా స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సదరు యువకుడు బాపట్ల రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్నట్లు గుర్తించారు. తక్షణం సిబ్బందితో ఆ ప్రదేశానికి చేరుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న యువకుడిని కాపాడి స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఆత్మహత్యకు యత్నించిన యువకుడికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులకు క్షేమంగా అప్పగించారు. జిల్లా పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించి సమాచారం అందించి నిమిషాల వ్యవధిలోనే ఆచూకీ గుర్తించి క్షేమంగా అప్పగించినందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడికి, బాపట్ల పట్టణ పోలీసులకు యువకుడి బంధువులు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సమస్యలు ఉంటాయని, ప్రతి సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదన్నారు. సానుకూలంగా ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

క్రైమ్ కాలమ్

సమాజానికి ఉపయోగపడే పనిచేయాలి

మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రత్యేక సందర్భాల్లోనూ సమాజానికి ఉపయోగపడేలా మనం సేవ చేయాని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్ కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆయన బుధవారం అందుబాటులో లేరు. ఈ వేడుకలను స్థానిక సబ్ కలెక్టర్ బంగ్లాలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివినాగ్ మాట్లాడుతూ ప్రత్యేకత కలిగిన రోజుల్లో ఏదొక మంచి పనికి కృషి చేద్దామన్నారు. అందులో భాగంగా నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. బంగ్లా ఆవరణలో విరివిగా మొక్కలు నాటారు. ఆయనతో పాటు తహశీల్దారు కె.చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-నగరం

మండలం పరిధిలోని చిన్నమట్లపూడి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దారుణ హత్య జరిగింది. గ్రామానికి చెందిన లుక్కా నాగరాజు (43) హత్యకు గురయ్యాడు. ఈ మేరకు మృతుడి భార్య శిరీష ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదే గ్రామంలో పచారీ కొట్టు నిర్వహించే భాస్కరుని సాంబయ్య కత్తితో తన భర్తను హత్య చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారితీసినట్లు అనుమానిస్తున్నారు.

రక్తపు మడుగులో ఉన్న మృతదేహం

పాలట్యాంకర్‌ను ఢీకొన్న బైక్

ఒకరు మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఆగివున్న పాల ట్యాంకర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన మండలంలోని సంతమాగులూరు, పాత మాగులూరు గ్రామాల మధ్య గుంటూరు-కర్నూలు రహదారిపై వీరభద్రుడు దేవాలయం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిం ది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నరసరావుపేటకు చెంది న రంగశివ (32) వినుకొండ నుంచి నరసరావుపేట వైపు స్కూటీపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో వీరభద్రుడు దేవాలయం సమీపంలోకి రాగానే ఆగివున్న పాల లారీని ఢీకొట్టాడు. స్కూటీ పాల ట్యాంకర్ కిందకు దూసుకుపోయింది. దీంతో రంగశివ అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటీ నుజ్జు నుజ్జయింది. సంఘటన స్థలాన్ని ఎస్ఐ పట్టాభి రామయ్య పరిశీలించి కేసు నమోదు చేశారు.

మృతి చెందిన రంగశివ

వ్యక్తి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి-నగరం

మండలం పరిధిలోని ఈదుపల్లిలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సమీపంలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. చీరాలలోని జాండ్రపేటకు చెందిన పొట్టే హరిబాబు (54) గత నెల 21న ఈదుపల్లిలోని తన బావగారి ఇంటికి వచ్చాడు. మద్యం మత్తులో కాలువ గట్టు నుంచి పడిపోయి గొంతు ఆరి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బండ్ల భార్గవ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో గురువారం సాయంత్రం అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై కుంచాల బాలు (8) అనే విద్యార్థి పాఠశాల నుంచి ఇంటికి వెళ్తూ రోడ్డు దాటే సమయంలో అద్దంకి వైపు నుంచి అడ్డరోడ్డు వెళ్తున్న కారు ఢీకొంది. దీంతో బాలుకి కాలు విరిగింది. తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. నూతన సంవత్సరం ఆరంభం నుంచి ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గాయపడిన బాలు

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని పోతవరం గ్రామంలో పేకాట స్థావరంపై ఎస్ఐ బి.శ్రీకాంత్ తన సిబ్బందితో గురువారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.2,160/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐతో పాటు కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, హోంగార్డు శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసీ కీలకం

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసీ కీలకంగా పనిచేయాలని ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కె.శివాజీలు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌ల శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎస్ఎంసీ కమిటీ సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరచాలని పేర్కొన్నారు. గ్రామాలలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. డ్రాప్ అవుట్లను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా ఎస్ఎంసీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. దాతల సహకారంతో, ప్రభుత్వ సహకారంతో పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నిర్వహణ, పాఠశాలల్లో సౌకర్యాలు, విద్యార్థులలో క్రమశిక్షణ లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పరిపుష్టికి విశేష కృషి చేస్తుందని, దానికి తగ్గట్టుగా గ్రామాలలో ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంసీ సభ్యులు పనిచేయాలన్నారు. ఇటీవల జరిగిన మెగా పీటీఎం సమావేశాలు విజయవంతం చేసినందుకు ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చలువాది రమేష్, ఉర్దూ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చలువాది బదరీ నారాయణ, ఎన్ఎస్‌పీ కాలనీ ఎస్ఎంసీ చైర్మన్ నూనె హేమ సుందర్రావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు బండి శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, వీరాస్వామి, గంగాధర్, ఆర్‌పీ ఏ.వీరారెడ్డి, జె.యాకోబ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో మాట్లాడుతున్న ఎంఈవో శివాజీ

శింగరాయకొండ: శింగరాయకొండ మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పాఠశాల యాజమాన్యకమిటీలను బలోపేతం చేయడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్ అగ్రిబోయిన రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి శిక్షణ ముగించుకొని మండల స్థాయిలో కమిటీల ఎన్నిక, విధులు, భాద్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, మౌలిక వసతులు,డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్, విద్యాంజలి వంటి ప్రభుత్వం అమలుజేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ శిక్షణలో తెలియజేసామన్నారు. 4వ తేదీ శనివారం పాఠశాల స్థాయిలో కమిటీ సభ్యులు అందరికీ శిక్షణ పూర్తవుతుందని తెలియజేసారు. ఈ శిక్షణలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీల చైర్మన్లు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్స్ ప్రసాద్, పద్మజ,సి. ఆర్పీలు వంశీ ప్రమీల, లలిత, రిసోర్స్ పర్సన్స్ అంబటి బ్రహ్మయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

శింగరాయకొండలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాసరావు

సామాజిక చైతన్యవాది నరసింహారావు

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య

ప్రజాశక్తి- అద్దంకి

మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ ఆలోచనలు పెరిగేలా తుది శ్వాస వరకూ పోరాటం సాగించిన సామాజిక వాది టివి.నరసింహారావు అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య తెలిపారు. స్థానిక పోతురాజు గండి వీధిలో ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావు సంతాప సభ గురువారం నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి తంగరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సభలో గంగయ్య మాట్లాడుతూ రావినూతల గ్రామానికి చెందిన నరసింహారావు కెఎల్.కాంతారావు శిష్యుడుగా వామపక్ష భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచనలను బలంగా ప్రచారం చేసిన వ్యక్తి అని తెలిపారు. ఉపాధ్యాయ వత్తిని క్రమశిక్షణతో నిర్వహిస్తూనే విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచేందుకు కృషి చేశారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి దానికి లోబడి సూటిగా ప్రశ్నించటం ఆయన నుంచి నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు. తన పిల్లల అభివద్ధిని కళ్లారా చూసుకోకుండా అతి చిన్న వయసులో మతి చెందటం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు జిల్లా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డాక్టర్ వై.హనుమంతరావు మాట్లాడుతూ నరసింహారావు జీవితమంతా హక్కులు లేకుండా కేవలం బాధ్యతలనే తీసుకున్నారన్నారు. ఉపాధ్యాయ వత్తిని అంకిత భావంతో పని చేశారన్నారు. కుటుంబం, పిల్లల అభివద్ధి కోసం నిత్యం పోరాటం చేసినట్లు తెలిపారు. అవి రెండు చేస్తూనే సామాజిక చైతన్యానికి, వామపక్ష భావజాల వ్యాప్తికి కషిచేశారన్నారు. డాక్టర్ కె.నాగేశ్వరరావు , జెవివి రాష్ట్ర నాయకులు కెఎల్.కాంతారావు తమ సంతాప సందేశాలను ఆయా సంఘాల ద్వారా పంపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, జెవివి, నేస్తం, వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొని నివాళులర్పించారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-పర్చూరు.

చీరాలకు చెందిన మోడరన్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మునీరుల్లా ఖాన్ ఆర్థిక సహకారంతో ఉప్పుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ఎంఇఒ ఎవి. సత్యనారాయణ తెలిపారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 వెంకట రామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి వసుంధరాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5న జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిశపాడు మండలం మేదరమెట్లలో ఈనెల 5న శ్రీ భ్రమర టౌన్ షిప్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీభ్రమరా మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళా రామచంద్రరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మేదరమెట్లలోని గ్రోత్ సిటీలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15,000, ద్వితీయ బహుమతి రూ.10,000, తతీయ బహుమతిగా రూ 5,000 అందించనున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా గంగిరెద్దులు, హరిదాసులు పొంగళ్ళు, గాలిపటాలు కబడ్డీ పోటీలు బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలు 8500248669, 8341894434 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ లోని గురుకుల స్కూల్ అండ్ కాలేజీలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర అనే అంశంపై గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 109 మంది విద్యార్థినిలు హాజరయ్యారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గాయత్రి దేవి, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, షేక్ మస్తాన్‌రావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, గురుకులం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలో ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.1,500, రూ.1,000, రూ.500 చొప్పున నగదు బహుమతులు, మెమోంటోలు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఐక్యవేదిక బాధ్యులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, సయ్యద్ హుస్సేన్, అంకం నాగరాజు, ఇష్టర్ల వెంకట సుబ్బారావు తెలిపారు.

కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్న బిఎఫ్ఎ సభ్యులు

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిధజలోని పదేపల్లి గ్రామంలో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు బులిసెట్టి శ్రీనివాసరావు, అబ్బరాజు సాంబశివరావు, బోలిశెట్టి. శ్రీనివాసరావు, వంగర బాబూజీ , ట్రైనర్ బొడ్డు నాగమణి, మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన గురువారం నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సాజిదా, కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కప్పెర జానుబాబు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. సమూహ విభాగంలో బూధవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిరిచందన ,సుహేనచ, కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన వెంకటపావని, బాలాంజనేయులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఉపాధ్యాయ విభాగంలో బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐ. చంద్రశేఖర రావు, కోటపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన శ్రీనివాసరావు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ఎంఇఒలు కె.నాగభూషణం,జి. వీరాంజనేయులు తెలియజేశారు. అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈనెల 3న బాపట్లలో నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తమ ప్రాజెక్టును ప్రదర్శించాల్సి ఉంటుందని ఎంఇఒలు తెలిపారు. విజేతలకు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ అభినందించారు.

పంగులూరులో ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

భట్టిప్రోలు : స్థానిక టిఎం.రావు ఉన్నత పాఠశాలలోమండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ దేవరాజు, సైన్స్ నోడల్ అధికారి అంబటి జాకబ్ మాట్లాడుతూ సైను ప్రాజెక్టుల ప్రదర్శనల ద్వారా శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని తెలిపారు. ప్రాజెక్టు ప్రదర్శనల్లో వ్యక్తిగత విభాగంలో వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సురేష్, గ్రూప్ విభాగంలో టిఎం. రావు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, టీచర్స్ విభాగంలో గుర్రం మురళీమోహన్, రెడ్డి సుధాకర్ విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ కోటేశ్వర రావు, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు

భట్టిప్రోలులో సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకిస్తున్న ఎంఇఒ

గుడ్డ సంచులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

గుడ్డ సంచులను వినియోగించాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల

పర్యావరణానికి హానిచేసే క్యారీ బ్యాగులు విడనాడి, గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లాకలెక్టర్ కె.వెంకట మురళి పిలుపునిచ్చారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఉచిత గుడ్డ సంచుల పంపిణీని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుడ్డ సంచులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని తెలిపారు. గుడ్డ సంచులను వినియోగించడం వల్ల భావితరాల భవిత భద్రంగా వుంటుందన్నారు. 2025లో గుడ్డ సంచులు వినియోగిస్తామని ప్రతిఒక్కరూ నూతన సంవత్సర తీర్మానం చేయాలన్నారు. క్యారీ బ్యాగులు వినియోగించడం వల్ల భూతాపం అధికమై, భవిష్యత్తులో మానవాళి మనుగడ ప్రశ్నార్ధకమవుతుందన్నారు. క్యారీ బ్యాగులు భూమిలో కరిగిపోకుండా శాశ్వతంగా నిలిచిపోయి, భూగర్భ జలాల అభివద్ధిని అడ్డుకుంటాయన్నారు. ఫోరం కార్యదర్శి పిసి.సాయి బాబు మాట్లాడుతూ ప్రజలకు పంపిణీ నిమిత్తం 400 గుడ్డసంచులను పురపాలక సంఘానికి అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఫ్రెండ్స్ సంస్థ నిర్వాహకులు నాళం శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలి

కరప్రతం అవిష్కరణ

ప్రజాశక్తి - నిజాంపట్నం

కాకినాడలో ఈ నెల 5నుంచి 8 వరకూ నిర్వహిస్తున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు కె.వినయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.బాపయ్య కోరారు. స్వర్ణోత్సవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, అమర జీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయా సాధన లక్ష్యంగా ఏర్పడిన యుటిఎఫ్ విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం ద్వారా సమాజాభివద్ధికి కృషి చేస్తుందన్నారు.. ఉపాధ్యాయులకు అనేక రాయితీలు సాధించి పెట్టి రాష్ట్రంలో అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ ఎదిగిందన్నారు. యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాకినాడలో స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎండి. హుస్సేన్, గౌరవాధ్యక్షుడు సిహెచ్. గణేష్ రావు, జిల్లా కౌన్సిలర్స్ డి.హరిబాబు, అబుల్ మాలిక్, కొండలరావు, సుభాని ఖాన్, ఓ.మహేశ్వరరావు, చెన్ను సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

కార్యకర్తలందరికీ న్యాయం చేస్తా

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

కార్యకర్తలందరినీ న్యాయం చేస్తానని, పార్టీ అభివృద్ధికి చేరికలు తప్పనిసరి అని, అందరితో సర్దుకుపోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురంలో వైసిపి నుంచి టీడీపీలోకి త్వరలో కొందరి చేరికలు జరగబోతున్న నేపథ్యంలో కొందరు టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్థానిక జవహర్‌నగర్‌లోని నివాస గృహంలో విలేకరుల సమావేశాన్ని గురువారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. నిరాశకు గురికావాల్సిన పనిలేదన్నారు. ఎవరో చెప్పిన మాటలు వినవద్దన్నారు. టిడిపి గెలుపు కోసం పనిచేసిన వారికి ఎలాంటి కష్టం వచ్చినా నేరుగా తనతో చెప్పుకోవాలన్నారు. వారి కష్టంలో పాలుపంచుకుంటానని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలం మరింతగా పెరిగిందన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో కూడా రాబోవు కాలంలో తిరుగులేని విజయాల కోసం చేరికలు తప్పవన్నారు. చేరికలను స్వాగతించాలన్నారు. ఇదంతా మన మంచి కోసమేనని గ్రహించాలన్నారు. చిన్నపాటి మనస్పర్థలు ఉన్నా సర్దుకుపోదామని చెప్పారు. ఐక్యంగా తెలుగుదేశం పార్టీని నడిపించాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మాలాలి, టిడిపి నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, మయూర్ ఖాశిం, తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, పఠాన్ హుస్సేన్‌ఖాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

ప్రజాశక్తి-అద్దంకి

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా రాకేష్ విజయవాడలో ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు తెలిపారు. రాకేష్ ప్రమాణ స్వీకారానికి తరలి రావాలని కోరుతూ గురువారం పలువురి కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాసవీ ఆర్యవైశ్య అన్నదాన సత్రం అధ్యక్షుడు శ్రీరామ్ నాగేశ్వరరావు,చ శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు ఊటుకూరి రామకోటేశ్వరరావు, శింగరకొండ వాసవీ అన్నదాన సత్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు భోజనపల్లి సత్యనారాయణ, టిడిపి అద్దంకి నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబరు చుండూరి మురళి సుధాకర్, టిడిపి నాయకులు పొట్టి వెంకటశివరావు, మామిడి రాంబాబు, సంకా సుబ్రహ్మణ్యం, పబ్బి శెట్టి శ్రీనివాసరావు,న నూకల రామాంజనేయులు, ఆత్మకూరు మస్తానయ్య, చామర్తి శ్రీనివాసరావు, అయితా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఏపీఎం జ్యోతి ప్రసాద్

టార్గెట్‌కు మించి స్త్రీ నిధి రుణాలు

ప్రజాశక్తి - పంగులూరు

టార్గెట్‌కు మించి స్త్రీ నిధి రుణాలు ఇచ్చినట్లు ఎపిఎం జ్యోతి ప్రసాద్ తెలిపారు. మండలం మొత్తం ఐదు కోట్ల స్త్రీ నిధి రుణాలు ఇవ్వడం టార్గెట్ కాగా ఇప్పటికి రూ.9 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. వెలుగు కార్యాలయంలో సిబ్బంది సమావేశం నిర్వహించారు. అనంతరం ఎపిఎం విలేకరులతో మాట్లాడారు. స్త్రీ నిధి వసూళ్లు కూడా బాగానే ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసూళ్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఉన్నతి రుణాలు రూ. 50 లక్షలు టార్గెట్ కాగా రూ.50 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు.

విసికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బ్యాంకు అధికారులు

ఏకెయు విసిని కలిసిన బ్యాంకర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తిని ఒంగోలు నగరంలోని పలు బ్యాంకుల అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం విసి ఛాంబర్‌లో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి.రమేష్, కెనరా బ్యాంకు మేనేజర్ కిషన్, సిబ్బందితో కలిసి విసి కలసి బ్యాంకు డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. అనంతరం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఒంగోలు చీఫ్ మేనేజర్ పి.వీరయ్య, సంతపేట బ్రాంచి చీఫ్ మేనేజర్ వివేక్ కుమార్, స్థానిక బ్రాంచి మేనేజర్ సిహెచ్ శ్రీనివాసులు, మెయిన్ బ్రాంచి ఆఫీసర్ ఐ.కోటేష్ బాబు ఏకేయూ విసిని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి బ్యాంకు డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో గుర్తింపు పొందిన పలు కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు ఆయనను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు: జరుగుమల్లి మండలంలోని చిరికూరపాడు ఉన్నత పాఠశాలలో చిరికూరపాడు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి గుండపనేని రమేష్ రూ.10 వేలు విలువైన క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అనూరాధ మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గుండపునేని రమేష్‌కి, పాఠశాల పురోభివృద్ధికి సహకరిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. .

క్రీడాదుస్తులు అందజేస్తున్న దాతలు

కొండపి ఏఎంసీ కుర్చీ ఎవరికి దక్కేనో..?

రేసులో కొండ్రగుంట, కర్ణ కోటిరెడ్డి - బీజేపీ, జనసేన నాయకుల ప్రయత్నాలు

ప్రజాశక్తి-పొన్నలూరు

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నుంచి పలువురు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిలో టీడీపీ నుంచి కొండ్రగుంట శ్రీనివాసులు, కర్ణ కోటిరెడ్డి రేసులో ఉన్నారు. కొండ్రగుంట శ్రీనివాసులు పొన్నలూరు మండలం ఎంపీపీగా చేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి అత్యంత సన్నిహితుడు. ఒక రకంగా చెప్పాలంటే పొన్నలూరు మండలానికి షాడో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. అయితే పొన్నలూరు మండలంలో టిడిపి సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డికి ఎన్నికల ముందు ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం ఇస్తామని మాటిచ్చినట్టు మండలం ప్రజలు చర్చించుకుంటున్నారు. కర్ణ కోటిరెడ్డి మండలంలో రెడ్డి సామాజ వర్గంలో గట్టిపట్టు ఉన్న వ్యక్తి. గతంలో మండల టిడిపి పార్టీ అధ్యక్ష పదవికి కోసం గట్టి ప్రయత్నం చేశారు. అయితే చివరి నిమిషంలో తన పేరు పక్కనపెట్టి కొండ్రగుంట శ్రీనివాస్ పేరును ప్రకటించారు. ప్రస్తుతం ఏఎంసీ చైర్మన్‌గా తనకే ఇస్తారని ఆశాభావంతో కర్ణ కోటిరెడ్డి ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అలాగే కొండ్రగుంట శ్రీనివాసులు తనకి ఏఎంసీ చైర్మన్ ఇస్తారని గట్టి ధీమాతో ఉన్నారు. అలాగే జనసేన పార్టీ నుంచి కనపర్తి మనోజ్, బీజేపీకి చెందిన పెరిక లక్ష్మణ్‌లు కూడా ఏఎంసీ చైర్మన్ పదవిలో కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఎంసీ కుర్చీ ఎవరికి దక్కుతుందో నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

కొండ్రగుంట శ్రీనివాసులు

కర్ణ కోటిరెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పిసిపల్లి

ప్రజాశక్తి క్యాలెండర్‌ను గురువారం పిసిపల్లిలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ ఉష, ఎంపీడీవో ప్రభాకర్ శర్మ, ఎంఈవోలు జి.సంజీవ్, ఆర్.శ్రీనివాసులు, ఏవో, కె.ప్రకాష్‌రావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ బాబు, వైసీపీ నాయకులు శీలం సుదర్శనం, ప్రముఖ న్యాయవాది బాలసాని మోహన్, విజయ్‌నగర్ కాలనీ యూత్ కె.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ అనుక్

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ అనుక్

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అనుక్ చేతుల మీదుగా గురువారం ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక ప్రజల ఆంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అలాగే మండలంలోని ప్రజలు కొత్త సంవత్సరం అంతా క్షేమంగా, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు కర్ణ కోటిరెడ్డి, మండవ మాధవ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నేతలు

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

కేవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను టంగుటూరు తహసీల్దార్ జీ.ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాద్, కేవీపీఎస్ కొండపి నియోజకవర్గ కార్యదర్శి వి.మోజెస్, టి.రాము, కె.శ్రీనివాస్, జి.సాల్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలదరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు కోసం కేవీపీఎస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వెనుకబడిన వర్గాల్లో చైతన్యం కలిగించి చట్టాలు, హక్కుల గురించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగరాజ, శ్రీదేవి, ఉషారాణిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కిషోర బాలవికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ యజ్యేంద్రబాబు మాట్లాడుతూ చిన్నారులు పనికి వెళ్ళకుండా బడికి వెళ్ళి చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం లీలాకుమారి, సూపర్‌వైజం ్ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గుడి పాలన వల్లే 'వెలిగొండ' జాప్యం

• శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆరోపణ

గార్లదిన్నె రెవిన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును భ్రష్టు పట్టించాడని, ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో నాలుగేళ్లు పడుతుందని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గార్లదిన్నెలో గురువారం జరిగిన రెవిన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే నాలుగు లక్షల 34 వేల మంది రైతాంగానికి సాగునీరు అందేదని అన్నారు. అలాంటి ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించి సంక్షేమం అంటూ ఈ ప్రాంత ప్రజానీకాన్ని మోసం చేశాడని ఆరోపించారు. పిచ్చి తుగ్లక్‌లా పరిపాలన చేసి రాష్ట్రాన్ని, ప్రజలను అన్ని విధాలుగా నాశనం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తాను ఆరు మంది మంత్రులను, అధికారులను ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లితే పరిశీలించినట్లు తెలిపారు. రెండేళ్లలో పూర్తి అయి రిజర్వాయర్‌లోకి నీళ్లు వస్తాయని అన్నారు. మరో రెండేళ్లలో కాలువల ద్వారా నీరు సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే రైతాంగం అభివృద్ధి చెందేవారని, తద్వారా పిల్లల భవిష్యత్తుకు కొదవ ఉండేది కాదన్నారు. అవినీతి పరుడు, దుర్మార్గుడిని ఓటర్లు ప్యాలెస్‌కు సాగనంపి అనుభవజ్ఞుడైన చంద్రబాబును గెలిపించడం వల్ల జగన్‌రెడ్డి చేసిన అప్పులను తీర్చుకుంటూ పరిపాలన సవ్యంగా సాగిస్తున్నాడన్నారు. జగన్‌రెడ్డి ఆయన బొమ్మలకు సుమారు రూ.12,500 కోట్లు ఖర్చు చేశారని, ఆ డబ్బు ఎవరి సొమ్మని ప్రశ్నించారు. ఆ డబ్బు ప్రాజెక్టుల అభివృద్ధికి ఖర్చు చేస్తే ప్రజలు హర్షించేవారని అన్నారు. ల్యాండ్ గ్రాఫింగ్ చట్టంలో తప్పులు చేసిన వారు తప్పించుకునే అవకాశమే లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అడ్డం పెట్టుకొని రూ.కొట్లు దండుకున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో అనేక సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రోడ్డుపై ధర్నా చేయటం సిగ్గుచేటని అన్నారు. మార్కాపురం జిల్లా తథ్యమని, ఎవరు అధైర్యపడవద్దని, వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా ఏర్పాటు కూటమి ప్రభుత్వంలో పూర్తి అవుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం మీ కోసం మీ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం 90వేల కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి మేలు చేసేందుకు ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందని తెలిపారు. ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో ఒకరు భూమి మరొకరికి, ఆన్‌లైన్‌లో తప్పులు, ఇంటి నీవేశన స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కొరకు దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చాయి. నీటి సమస్యను పరిష్కరించాలని, అంగన్‌వాడి కార్యకర్త విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పొదిలి ఎఎంసి మాజీ ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య మృతికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆవుల సురేష్, ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ, ఒఓఆర్‌డి జి శ్రీదేవి, ఆర్‌ఐ మాధవరెడ్డి, మండల సర్వేయర్ రాజశేఖర్, విఆర్‌ఓలు, టిడిపి కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ కన్వీనర్లు కనకం నరసింహారావు, తాటిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివి రామిరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఏదుబాటి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, వెలుగొండ ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ కుందూరు కాశిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, బిసిసెల్ మండల అధ్యక్షులు అంకాల రోశయ్య, మండల మాజీ ఉపాధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోనంకి సాల్మన్, నాయకులు జవాజి భాషాపతినాయుడు, మువ్వా కాటమరాజు, నాగిరెడ్డి భీమాంజనేయరెడ్డి, పరిటాల సుబ్బయ్య, కోడె గురవయ్య, మడతల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామలింగయ్యకు సంతాపం ప్రకటిస్తున్న ఎంఎల్‌ఏ కందుల

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

వరినారు మడి గురించి వివరిస్తున్న సిఎస్‌పురం ఎఒ సంపత్‌కుమార్

ప్రజాశక్తి-సిఎస్ పురం

వరి నారు ప్రధాన పొలంలో నాటేముందు నారు కొసలు తుంచి నాటడం వలన కాండం తొలిచే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చని వ్యవసాయ అధికారి బి సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలోని రేగులచెలక, చెన్నపునాయినిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో సాగు చేసేటటువంటి వరి, వరి నారుమళ్ళు, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ వరి పంటలో రైతులు సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించవలెనని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులతో పాటు జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులను వాడవలెనని తెలిపారు. భాస్వరం ఎరువు ఆఖరి దుక్కిలో మాత్రమే వేయవలెనని తెలిపారు. అనంతరం వరిలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. కంది వేసిన రైతులు సీఎం యాప్ నందు రైతు సేవ కేంద్రాల్లో అమ్మకాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాలను గురించి రైతులకు వివరించారు. యూరియా కావాల్సిన రైతులు రేగులచిలక రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉందని తెలిపారు. 45కేజీల బస్తా రూ.267.50 మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి చిరంజీవిరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

దర్శి : మండలంలోని బసిరెడ్డిపల్లి, చందలూరు రైతుసేవా కేంద్రాల పరిధిలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయ శాఖ సేవలను వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖలో అవలంబిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని తెలిపారు. పంటలపై ఆశించు చీడపీడలు, తెగుళ్ల గురించి పరిశీలించి నివారణ చర్యలను వివరించనుననట్లు తెలిపారు. వ్యవసాయశాఖ అవలంబిస్తున్న పంట నమోదు కార్యక్రమం ద్వారా పంట సాగు చేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. తద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు : కంది పంటలో కాయ ఈగ నివారణ చర్యలు చేపట్టాలని ఎఒ ప్రసాదరావు అన్నారు. తాళ్లూరులోని రైతు భరోసా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుందని కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంది పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కాయ ఈగ నివారణకు ముందుగా 5శాతం వేప గింజల కషాయం పిచికారి చేసినట్లయితే గుడ్డు పెట్టకుండా ఆపవచ్చని అన్నారు. గింజ గట్టిపడే దశలో డై మెతియేట్ రెండు మిల్లీమీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. లేదా ప్రొఫైల్ రెండు మిల్లు లీటరు చొప్పున నీటిని కలిపి పిచ్చకారి చేసినట్లయితే ఈగ పురుగు నివారణ చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దర్శి వ్యవసాయ అధికారి బాలకృష్ణనాయక్

కంది పంటను పరిశీలిస్తున్న తాళ్లూరు ఎఒ బి శ్రీనివాసరావు

ఎస్‌పిని కలిసిన బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

ఎస్‌పికి బూచేపల్లి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దర్శి

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్‌ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసనసభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

బాలింతకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యశోద అనే మహిళకు, బిడ్డకు అవసరమయ్యే మందులు, ఆర్థిక సహాయం, నూతన వస్త్రాలను అందజేసి మరోసారి ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని ఎర్రబనపల్లి గ్రామ పంచాయతీలోని అగ్నిపురి ఎస్సీ కాలనీకి చెందిన గుంటూరు యశోద అనే మహిళ 108లో ప్రసవమైంది. ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి, కూతురు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుంది. సమాచారాన్ని అందుకున్న డాక్టర్ లక్ష్మి ఒక డాక్టర్‌గా మానవత్వంతో యశోదకు అవసరమయ్యే మందులు, కొంత ఆర్థిక సహాయం, దుస్తులను అందజేశారు. డాక్టర్ లక్ష్మీ ఔదార్యానికి పలువురు అభినందనలు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సిఎస్ పురం

రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ మంజునాథరెడ్డి తెలిపారు. మండలంలోని చింతపూడు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు వెంటనే దరఖాస్తులు అందజేయాలని కోరారు. సదస్సులో గ్రామస్తులు 5 దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులందరూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముప్పాల నరసింహరాజు, విఆర్‌ఓ విష్ణు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

7లోపు అభ్యంతరాలు తెలపాలి

ప్రజాశక్తి - పీసీపల్లి

ఎస్సి వర్గీకరణ అమలు నేపథ్యంలో కుల సర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 7లోపు తెలపాలని ఎంపిడిఓ ప్రభాకరశర్మ తెలిపారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో కుల సర్వేకు సంబంధించి జాబితాలను, ఎస్సీ కాలనీల్లో పబ్లికేషన్ చేసినట్లు తెలిపారు. దానికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత సచివాలయాల్లో తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రదర్శించిన సర్వే జాబితాలను పరిశీలించుకోవాలని కోరారు. తదుపరి సచివాలయం సిబ్బంది అభ్యంతరాల మీద విచారణ చేసి తుది జాబితా ఈనెల 17న ప్రకటిస్తారని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- కర్లపాలెం

పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంఇఒ మనో రజిని తెలిపారు. స్థానిక రాజుపాలెంలోని ఎంవి ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్లకు శిక్షణా కార్యక్రమంగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎస్ఎంసి కమిటీలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ఎన్.విజయ్ శ్రీ, సిఎంఒ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, వెంకట్ రాజు, వేణుమాధవ్.,పోలీసు రావు, పరిశుద్ధరావు, నాగరాజు, నారాయణ ు పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎస్ఎంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంరదర్భంగా ఎంఇఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి అందరూ కృళషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు షేక్ మస్తాన్‌వలి, ఆంజనేయులు, సురేంద్ర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

యద్దనపూడి : ఎస్ఎంసి చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ గోపి చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతినెలా నిర్వహించే సమావేశాల్లో ఎస్ఎంసి చైర్మన్లు తప్పక పాల్గొన్నారు. పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి టీచర్లు, యాజమాన్య కమిటీలు ప్రజల భాగస్వామ్యంతో సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలోరిసోర్స్ పర్సన్స్ నాగిరెడ్డి, ఆదంషఫీ, శ్రీనివాసరావు, సిఆర్‌పిలు ప్రేమ్ కుమార్ , మస్తాన్ వలి, యూసఫ్, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో మాట్లాడుతున్న ఎంఇఒ మనోరంజిని

వేటపాలెం: పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించాలని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంఆర్‌సిలో ఎస్ఎంసి చైర్మన్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ శ్రీనివాస రెడ్డి, ఎపిసి పి. నాగిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, పాఠశాల విద్యా ప్రణాళిక గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జెవి.సుబ్బయ్య , ఐ.పురుషోత్తం, రిసోర్స్ పర్సన్స్ కె. సుబ్బారావు, శ్రీనివాసరావు, టి. బంగారు నాయుడు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లు చెరుకూరి రాంబాబు , డి. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు. : పాఠశాలల అభికృద్ధిలో యాజమాన్య కమిటీల చైర్మన్ల పాత్ర కీలకంగా ఉండాలని ఎంఇఒలు కె. నాగభూషణం, జి.వీరాంజనేయులు తెలిపారు. పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు శ్రీధర్ బాబు, శేషగిరి, రత్తయ్య, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి : పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసి చైర్మన్లు కృషి చేయాలని ఎంఇఒ బి. సుధాకర్రావు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశీలకులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ రాజా, హరినాథ్, రమణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నేత్రదానం

ప్రజాశక్తి- ఇంకొల్లు

నాగేశ్వరరావు(ఫైల్)

నాగులుప్పలపాడు మండలం మద్దిరాల ముప్పాళ్ళ గ్రామానికి చెందిన చిన్నం నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందాడు. ఇంకొల్లు రోటరీ అవయవ దాన కమిటీ ఆధ్వర్యంలో మృతుడది కుటుంబ సభ్యుల ఆమోదంతో నాగేశ్వరావు కార్నియాలను గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన శంకర్ నేత్ర వైద్యశాల వైద్యులు గురువారం సేకరించారు. మృతుడి భార్య ఇంద్రమ్మ, తమ్ముడు చిన్నం కోటేశ్వరరావు, మరదలు రంగమ్మ, కుమారుడు విజయ్ మరియు బంధుమిత్రుల సమక్షంలో నాగేశ్వరరావు కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు జట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్రావు, ఇంకొల్లు రోటరీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ కార్యదర్శి చుండు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి- పర్చూరు

ఎన్ఆర్ ఎం.రిషిత పుట్టిన రోజు సందర్భంగా స్థానిక నేతాజీ వద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. భోజన సౌకర్యం కల్పించారు. రోటరీ, అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ పర్యవేక్షణలో పండ్లు పంపిణీ చేశారు. భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదానంద రెడ్డి, కారుమూడి సుబ్బారెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, పాబోలు వెంకన్న, పోలిశెట్టి చంద్రం, గడ్డిపాటి శ్రీనివాసరావు, నాగుబడి సుబ్బారావు, రావి సత్యనారాయణ, కాల్వ సత్యనారాయణ, రిషిత బంధుమిత్రులు పాల్గొన్నారు.

బీహార్ గవర్నర్‌తో మాజీ ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

బీహార్ గవర్నర్‌ను కలిసిన 'అన్నం'

ప్రజాశక్తి బాపట్ల

బీహార్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరీఫ్ మహమ్మద్ ఖాన్‌ను ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కేరళ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆరీఫ్ మహమ్మద్ ఖాన్‌ను కేంద్ర ప్రభుత్వం నూతనంగా బీహార్ గవర్నర్‌గా నియమించింది. ఆరీఫ్ ప్రమాణ స్వీకారానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు ప్రత్యేకంగా ఆహ్వానం వచ్చింది. బీహార్ రాష్ట్రం పాట్నాలోని రాజభవన్‌లో ఆరీఫ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం సతీష్ పాల్గొని గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

దోమల నివారణకు కృషి : కమిషనర్

ప్రజాశక్తి- బాపట్ల : పట్టణంలో దోమలు వ్యాప్తి చెందకుండా నివారణకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, ఎఎన్ఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ తాగి పడేసిన కొబ్బరి బోండాలు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణ, వెంకటేశ్వర్లు, శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

7లోపు అభ్యంతరాలు తెలపాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సి) కులగణన సోషల్ ఆడిట్ రీవైస్ షెడ్యూల్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని గురువారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని సచివాలయాలలో షెడ్యూల్డ్ కులాలవారి వివరాలను ప్రదర్శించినట్లు తెలిపారు. ప్రజలు ఆ జాబితాలను పరిశీలించుకోవాలన్నారు. అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 7లోపు ఆయా గ్రామ సచివాలయాలలో గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద గ్రీవెన్స్ నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పూడి మరియు గుడి కాయలంక గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సంద్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకంలో పేరు మార్పులు, ఆన్‌లైన్ సమస్యలు, రహదారి సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అనంతరం ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహశీల్దారు, మండల సర్వేయర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరు : మండల పరిధిలోని క్రాప గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్, తహశీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకొనడానికి ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులో మూడు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లెలో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో వ్యక్తిత్వ వికాసంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు వివిఐటి సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ అండ్ డీన్ ఎన్. కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనుకున్నది సాధించాలంటే భాధ్యతతో తమ విధులను నిర్వహించాలన్నారు. బాధ్యత అనేది ఎవరికి వారు అనుకోవాలిగాని వేరే వారు ఎవరైనా చేపితే గాని తెలియజేస్తే తెలిసేది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి.కిరణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యానికి దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పంగులూరు

ఎక్కువగా మద్యం సేవించడం వల్ల అనేకమంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నట్లు పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కె. బాల రాజేశ్వరి తెలిపారు. మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. స్థానిక పిహెచ్‌సి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలోనూ కిడ్నీ వ్యాధితో బాధపడేవారు ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు మద్యం సేవించడం వల్ల కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందన్నారు. కిడ్నీ వ్యాధులతో దళిత గిరిజన కాలనీల ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని విస్తృతంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వెళుతు న్నామని చెప్పారు. ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ కార్యక్రమం ద్వారా ప్రతినెలా 9వతేది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి లెప్రసీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న బాలరాజేశ్వరి

వరబాబును సన్మానిస్తున్న ఎల్ఐసి మేనేజర్

వరబాబుకు సన్మానం

ప్రజాశక్తి-బాపట్ల

అమెరికాలో నిర్వహిస్తున్న మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎల్ఐసి ఏజెంట్, జోనల్ మేనేజర్ క్లబ్ సభ్యులు జయం వరబాబు వరుసగా ఆరోసారి అర్హత సాధించినట్లు బాపట్ల ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ ఎం. గోపాలరావు తెలిపారు. మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకానున్న వరబాబును ఎల్ఐసి కార్యాలయంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ గోపాలరావు మాట్లాడుతూ ఎండిఆర్టి సమావేశాలకు హాజరు కావాలంటే ఎంతో పట్టుదల కషి ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు బ్రాంచి మేనేజర్ మురళీకష్ణ , అసిస్టెంట మేనేజర్ సుమన్ , కార్యాలయ సిబ్బంది రామకష్ణ, రవికిరణ్, శ్రీనివాసరావు , ఏజెంట్లు బి. సాంబయ్య, జయకష్ణ, కొల్లా శ్రీను, రాజేష్, గౌరీశంకర్, ఎస్.శ్రీను, వి .శ్రీను పాల్గొన్నారు.

నల్లమలలో పులుల గణన ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అభయారణ్యంలో పులుల గణనను ప్రారంభించినట్లు గంజివారిపల్లి అటవీ క్షేత్రాధికారి సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పులుల లెక్కింపులో భాగంగా ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. దీనికోసం సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు ప్రాజెక్టు పరిధిలో గత ఏడాదిలో నిర్వహించిన గణనలో 63 పులులున్నట్లు గుర్తించామని, ఈ ఏడాది ఆ సంఖ్య పెరిగే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ సారి గణనలో పాత పద్ధతులు పాటిస్తూనే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించనున్నట్లు ఆయన చెప్పారు. మామూలుగా పులులు సంచరించే ప్రాంతాలలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడం, పాద ముద్రలు సేకరించడం, మల మూత్రం ఆధారంగా ఆనవాళ్లు సేకరించడం వంటివి చేసేవారని, ఇప్పుడు ప్రత్యేక ఎకోలాజికల్ యాప్ ద్వారా కూడా పులుల సంఖ్యను లెక్కిస్తున్నట్లు ఆయన తెలిపారు.

దేశ సమగ్రత కోసం కృషి చేద్దాం

సిపిఎం నగర కమిటీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మతం పేరుతో ప్రజల్ని వేరు చేసే ప్రభుత్వ కుట్రలను భగ్నం చేసి , దేశ సమగ్రత కోసం కృషి చేయాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు సూచించారు. గురువారం సిపిఎం నగర కమిటి ఆధ్వర్యంలో ఒకటో డివిజన్ అద్దంకి బస్టాండ్ మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద రెండో రోజు దేశ సమగ్రతను కాపాడాలని ఆ పార్టీ ముద్రించిన కరపత్రాల ప్రచారాన్ని నిర్వహించారు. నగరంలోని సత్యనారాయణపురం ప్రాంతంలో నగర కార్యదర్శి వర్గసభ్యులు జి.రమేష్, మంగమూరు డొంక ప్రాంతంలో దామా శ్రీనివాసరావు నేతత్వంలో భగత్ సింగ్ నగర్ ప్రాంతంలోనూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నగర కార్యదర్శి వర్గసభ్యులు తంబి శ్రీని వాసులు, కొర్నపాటి శ్రీనివాసరావు, జి ఆదిలక్ష్మి, బివిరావు పాల్గొన్నారు.

కరపత్రాల ప్రచారంలో సిపిఎం నాయకులు

ఉచిత ఇసుక అందించటమే లక్ష్యం

- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు
- ఇసుక పంపిణీ కేంద్రం ప్రారంభం

ఇసుక పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని కొప్పోలు రోడ్డులో ప్రభుత్వం లాటరీ విధానంలో కేటాయించిన ఫ్యూచర్ ట్రాన్స్ ఇసుక పంపిణీ కేంద్రాన్ని గురువారం కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ నేటి నుండి కేవలం లోడింగ్ ఛార్జీలు, రవాణా ఖర్చులతో మాత్రమే అందరికీ ఇసుక లభ్యమవుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సామాన్యుడికి ఇసుక అందని ద్రాక్షగా మిగిలిందని, ప్రజల నుంచి అడ్డగోలుగా డబ్బులు దోచుకున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నేటి నుండి ఇసుకకు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకుండా ఉచితంగానే అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఉచిత ఇసుక పంపిణీని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మైనింగ్ డిడి రాజశేఖర్, డిటిసి ఆర్.సుశీల జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గనులు, భూగర్భ జల శాఖ ఉప సంచాలకులు టి. రాజశేఖర్, సహాయ సంచాలకులు వీరేష్, ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ప్రజాశక్తి 2025 త్రిపురాంతకం మండల క్యాలెండర్‌ను గురువారం త్రిపురాంతకంలోని పోలీస్‌స్టేషన్‌లో సిఐ హాసన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శేషు, వైటి ఆంజనేయులు, సుబ్బారెడ్డి, మాసిలామణి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ హాసన్

కలెక్టర్‌కు కార్పొరేషన్ కమిషనర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్క అందజేశారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న కమిషనర్

'పింఛన్ల' ధృవీకరణ పత్రాలను

నిశితంగా పరిశీలించాలి..

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు

వీక్షణ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం టి కష్ణ బాబు, సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ తెలిపారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కష్ణబాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బందాలను పర్యవేక్షించుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల దరఖాస్తుల విచారణకు అనుమతులివ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విచారణపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1,582 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరిలో రూ.15వేలు చొప్పున ప్రతి నెల పింఛన్ పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డిసిహెచ్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శేషుబాబు, గుంటూరు జెడ్పి డిప్యూటీ సీఈఓ కృష్ణ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు

మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పం టలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతి బాబు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఇటీవల వరుసగా వచ్చిన తుపాన్ల కారణంగా ఖరీఫ్‌లో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కందిపూత రాలిపోయి పంట రాలేదన్నారు. కంది ఈ సంవత్సరం బాగా పెరిగినా పూతకాలంలో పూర్తిగా మబ్బులు ఉండటం, వర్షాలతో పంట రాకుండా పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పశ్చిమ ప్రాంతంలో శనగ, మినుములు పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలన జరిపి పంట నష్టాలను తేల్చాలని, నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులు కంపెనీలు పెంచిన ధరలను వెంటనే తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ గిట్టుబాటు కాని పరిస్థితులలో ఎరువుల ధరలు రైతులకు భారంగా మారతాయని, పెంచిన ఎరువు రేట్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు క్రిష్టపాటి, చిన్నపరెడ్డి, పి.ఏడుకొండలు పాల్గొన్నారు.

4 నుంచి జూనియర్ కళాశాలల్లో

మధ్యాహ్న భోజన పథకం అమలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ నెల 4 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పాఠశాలల్లో మాదిరిగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. పక్కాగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. జూనియర్ కళాశాలలకు సమీపంలోని పాఠశాలల్లోనే మెనూ ప్రకారం పండించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. జూనియర్ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వం అందించనుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయని చెప్పారు. వీటిల్లో 2,400 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈనెల నాలుగో తేదీన శనివారం నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ప్రారంభమయ్యే పథకం అమలుపై పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం తయారు చేసి విద్యార్థులకు వండి పెట్టాల్సి ఉందన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి ఎర్రయ్య, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ ఎం నాగిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.